క్లుప్తంగా

సిండికేట్‌లపై చర్యలు తీసుకోవాలి



ఏఓకు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

చిన్నకోదూరు(సిద్దిపేట)/సిద్దిపేటరూరల్: మిర్చి మార్కెట్‌లో కొందరు సిండికేట్‌గా మారి రైతులను మోసం చేస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. మాచాపూర్, గంగాపూర్ గ్రామాల్లో నిర్వహించే మిర్చి మార్కెట్‌లో కొంత మంది ఎలాంటి అనుమతులు లేకుండా ఏజెంట్లుగా ఏర్పడి వాళ్ల ఇష్టానుసారంగా ధర నిర్ణయిస్తూ రైతులను మోసం చేస్తున్నారని వాపోయారు. రైతుల నుంచి మిర్చి కొనుగోలు చేసిన ఏజెంట్లు రైతులకు సకాలంలో డబ్బులు చెల్లించడం లేదన్నారు. ఈ విషయంపై ప్రశ్నిస్తే ఏజెంట్లు దురుసుగా ప్రవర్తిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మీసం మహేందర్ యాదవ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పర్శరాములు, రాజు, నాగరాజు, ఎల్లయ్య, అజయ్ రాజమల్లు, కుమార్ ఉన్నారు.

రికార్డుల పరిశీలన

సిద్దిపేటరూరల్: ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన అభివృద్ధి పనులకు సంబంధించిన 2022కు చెందిన రికార్డులను శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో కౌన్సిల్‌ఫర్ సిటిజన్ రైట్స్ సంస్థ సభ్యులు ఇబ్రహీంపూర్ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రజలకు సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు శ్రీనివాస్, దేవరాజు, శివచంద్రం, రత్నాకర్, మధు, శ్రీనివాస్‌రెడ్డి, ఆంజనేయులు, దేశ్‌పాండే, తదితరులు పాల్గొన్నారు.

అనాథ బాలికల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

సిద్దిపేటరూరల్: పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు జిల్లాలోని అనాథ బాలికల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి రాంగోపాల్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్నటువంటి దుర్గాభాయి దేశముఖ్ మహిళా పాలిటెక్నిక్ కళాశాల, హైదరాబాద్‌లో అందిస్తున్నటువంటి డిప్లొమా సివిల్ ఇంజనీరింగ్, డిప్లొమా ఎలక్ట్రికల్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్, డిప్లొమా కంప్యూటర్ ఇంజనీరింగ్, డిప్లొమా ఎలక్ట్రికల్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ కోర్సులలో ప్రవేశాలు కోరుతున్నట్లు తెలిపారు. ఈ నెల 24వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 8184988260 నెంబర్‌లో, కలెక్టరేట్‌లోని బాలల పరిరక్షణ విభాగంలో గాని సంప్రదించాలన్నారు.

రాష్ట్ర మత్స్య సహకార సంఘం చైర్మన్‌కు సన్మానం



మత్స్య సహకార సంఘం చైర్మన్ రవీందర్‌ను సన్మానిస్తున్న సంఘం నాయకులు

మిరుదొడ్డి(దుబ్బాక): రాష్ట్ర మత్స్య సహకార సంఘం చైర్మన్‌గా నియామకమైన పిట్టల రవీందర్ ముదిరాజ్‌ను మిరుదొడ్డి మండల ముదిరాజ్ మహాసభ నాయకులు శుక్రవారం హైదరాబాద్‌లో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిట్టల రవీందర్ మత్స్య సహకార సంఘం చైర్మన్‌గా నియామకం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మాజీ ఎంపీటీసీ గొట్టం భైరయ్య, ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు ఐల విద్యా సాగర్, కుమ్మరి శివయ్య, తుమ్మల ప్రశాంత్, చిగురు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పరిహారం చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న యాదగిరి తదితరులు

వర్గల్(గజ్వేల్): వర్గల్ మండలం మల్లారెడ్డిపల్లిలో గ్రామ సంఘం శ్రీనిధి ద్వారా రుణం తీసుకున్న సభ్యురాలు తిమ్మాపూరం వినోద ఇటీవల మృతి చెందింది. ఆమె పేరిట శ్రీనిధి సురక్ష ఇన్సూరెన్స్ పథకం కింద రూ.45వేలు మంజూరైంది. ఆ మొత్తాన్ని ఆమె భర్త నాగరాజుకు ఏపీఎం యాదగిరి అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంజిరెడ్డి, ఉప సర్పంచ్ జైపాల్ రెడ్డి, శ్రీనిధి మేనేజర్ శ్రీరామ్, సీసీలు సత్యనారాయణ, నర్సింలు, గ్రామ సంఘం అధ్యక్షురాలు ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

అద్భుతమైన పథకం 'కంటివెలుగు'

గజ్వేల్‌రూరల్: కంటివెలుగు పథకం అద్భుతమైందని, అంధత్వ నివారణకు ఎంతగానో దోహదపడుతుందని గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సీ రాజమౌళి పేర్కొన్నారు.

విద్యార్థులు బాగా చదువుకోవాలి

రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి



మెమొంటో అందజేస్తున్న ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

ములుగు(గజ్వేల్): ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి సూచించారు. ములుగు మండలం క్షీరసాగర్ గ్రామంలో శుక్రవారం కేబీఆర్ పౌండేషన్ చైర్మన్ కొన్యాల బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మెరిట్ విద్యార్థుల సన్మాన సభకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా పదోతరగతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయా స్థానాల్లో పాసైన విద్యార్థులను సన్మానించి, మెమొంటో, సర్టిఫికెట్లను అందజేశారు. అనంతరం ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ విద్యాభివృద్ధికి సీఎం కేసీఆర్ కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ జహంగీర్, పీఏసీఎస్ చైర్మన్ అంజిరెడ్డి, వైస్ ఎంపీపీ దేవేందర్‌రెడ్డి, రైతు సమితి అధ్యక్షుడు నర్సింహ్మారెడ్డి, నాయకులు అంజన్‌గౌడ్, నర్సింగరావు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

నగదు పారితోషికం అందజేత

పదోతరగతిలో ప్రతిభ కనబరిచిన ములుగు మండలం తున్కిబొల్లారం విద్యార్థులకు ప్రోత్సాహకంగా పీఏసీఎస్ వైస్ చైర్మన్ కుక్కల నరేష్‌గౌడ్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డిలు రూ.17వేల పారితోషికం అందజేశారు. పదిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలు పూజ, రేణుక, శిరీషలకు రూ.4 వేల చొప్పున, మెడిసిన్‌లో ఉచిత సీటును సాధించిన కృపావతికి రూ.5వేలు ఆర్థికసాయం అందజేశారు. భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని కోరారు.

గజ్వేల్‌-ప్రజ్ఞాపూర్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

గజ్వేల్: గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ(టీఎస్ఎఫ్‌డీసీ) చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిలు అన్నారు. శుక్రవారం పీఎస్ఆర్ గార్డెన్స్ నుంచి ఎన్టీఆర్ విగ్రహం వరకు నిర్మించతలపెట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యమన్నారు. సీఎం కేసీఆర్ పట్టణాల అభివృద్ధికి నిధులు చేస్తున్నారన్నారు. గజ్వేల్-ప్రజ్ఞాపూర్‌ను మోడల్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎన్‌సీ రాజమౌళి, కౌన్సిలర్లు భాగ్యలక్ష్మీ దుర్గాప్రసాద్, లక్ష్మీ కిషన్‌రెడ్డి, ఉప్పల మెట్టయ్య, గజ్వేల్ పట్టణ శాఖ అధ్యక్షుడు నవాజ్‌మీరా, ఉమర్ పాల్గొన్నారు.

దుబ్బాకను ఆదర్శంగా నిలపాలి



రోడ్లను శుభ్రం చేస్తున్న మున్సిపల్ కార్మికులు

దుబ్బాకటౌన్: దుబ్బాక మున్సిపాలిటీ పారిశుధ్యంలో ఆదర్శంగా నిలుపుదామని కమిషనర్ పాతూరి గణేష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం దుబ్బాక మున్సిపాల్టి పరధిలోని చెల్లాపూర్ 4వ వార్డులో ప్రత్యేక పారిశుధ్యంలో భాగంగా డ్రైనేజీ పనులను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్యం విషయంలో అన్ని వార్డుల్లో స్పెషల్ డ్రైవ్ చేపడుతామన్నారు. మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి శానిటరి ఇన్‌స్పెక్టర్ దిలీప్‌కుమార్ ఉన్నారు.

తడి చెత్తతో ఎరువు తయారు చేయాలి

హుస్నాబాద్: ఇంటి నుంచి వెలువడే తడి చెత్తతో ఎరువును తయారు చేసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత అన్నారు. పట్టణంలోని 1, 12వ వార్డుల్లో శుక్రవారం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వీధులు, మురికి కాలువలను శుభ్రం చేయడం, చెత్త కుప్పలను తీసేసి రోడ్లకు ఇరువైపుల పిచ్చిమొక్కలను తొలగింపజేశారు. అనంతరం చైర్ పర్సన్ ఆకుల రజిత మాట్లాడుతూ ప్రతి ఇంటి నుంచి తడి, పొడి చెత్తను వేరుచేసి మున్సిపల్ వాహనానికి అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రాజమల్లయ్య, కౌన్సిలర్లు కొంకట నళినిదేవి, గూళ్ల రాజు, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ రవికుమార్, వార్డు ఆఫీసర్స్ క్రిష్ణ, ప్రశాంత్, ఆర్పీలు సుమలత, సరళ పాల్గొన్నారు.

చేసిన పనులకు బిల్లులు చెల్లించండి



మాట్లాడుతున్న సద్ది రాజిరెడ్డి

దుబ్బాకరూరల్: చేసిన పనులకు బిల్లులు రాక పోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నామని బిల్లులు చెల్లించాలని కోరుతూ శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట విలేకర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు సద్ది రాజిరెడ్డి మాట్లాడుతూ గతంలో ఎన్ఆర్‌ఈజీఎస్‌లో సీసీ రోడ్లు, వైకుంఠదామం, డంప్ యార్డులు, క్రీడా ప్రాంగాణాలు, పల్లె ప్రకృతి వనాలకు పూర్తి స్థాయిలో బిల్లులు రాలేదన్నారు. మన ఊరు మనబడి పనులకూ బిల్లు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సర్పంచ్‌లు గడీల జనార్దన్‌రెడ్డి, పోతనక రాజయ్య, కరికె భాస్కర్, బాలకిషన్, తదితరులు పాల్గొన్నారు.

సమగ్రాభివృద్ధికి బండి సంజయ్ కృషి

బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావు



మాట్లాడుతున్న బోయినిపల్లి ప్రవీణ్ రావు

హుస్నాబాద్: కరీంనగర్ పార్లమెంట్ సమగ్రాభివృద్ధికి ఎంపీ బండి సంజయ్ కృషి చేశారని, హుస్నాబాద్ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావు అన్నారు. శుక్రవారం అసెంబ్లీ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎంపీ వినోద్‌కుమార్ చేసిన అభివృద్ధి శూన్యమని, హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌కు నియోజకవర్గ అభివృద్ధి కంటే కేసీఆర్ భజనపైనే ధ్యాస ఎక్కువన్నారు. అభివృద్ధి పనుల విషయంలో బీఆర్ఎస్ నాయకులు అవగాహన పెంచుకొని మాట్లాడితే మంచిదన్నారు. ఈ సమావేశంలో అసెంబ్లీ పాలక్ సిరంగి సంతోష్, ప్రభారి గుజ్జుల సత్యనాయణ, అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి, కో కన్వీనర్ వేణుగోపాల్ రావు, కౌన్సిలర్ స్వర్ణలత, బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి సతీష్, పృథ్వీ, తోట సమ్మయ్య ఉన్నారు.

ఉపాధి హామీ పరిరక్షణ కరపత్రాల ఆవిష్కరణ



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

గజ్వేల్‌రూరల్: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పరిరక్షణకు ఉద్యమించాలని డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన పిలుపునిచ్చారు. గజ్వేల్ మండలం అనంతరావుపల్లిలో వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కన్వీనర్ పద్మతో కలిసి శుక్రవారం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ, పట్టణ, మున్సిపల్ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకంను నీరుగార్చే విధంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఏగొండస్వామి, నాయకులు సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీపై అందుబాటులో పచ్చిరొట్ట విత్తనాలు

దుబ్బాకటౌన్: 65 శాతం సబ్సిడీపై రైతులకు పచ్చిరొట్ట విత్తనాలు అందుబాటులో ఉన్నాయని దుబ్బాక మండల వ్యవసాయాధికారి ప్రవీణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాయితీపై 40 కిలోల జనుము బస్తా రూ.1225, జీలుగ బస్తా 30కిలోలు రూ.843 ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయన్నారు.

సబ్సిడీపై జీలుగ విత్తనాలు

తొగుట(దుబ్బాక): రాష్ట్ర ప్రభుత్వం 65 శాతం సబ్సిడీతో రైతులకు అందించేందుకు జీలుగ విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని మండల వ్యవసాయాధికారి మోహన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రూ.846 చెల్లించి 30కిలోల జీలుగ విత్తనాల సంచి తీసుకోవాలని ఆయన రైతులకు సూచించారు.

సుందరయ్య జీవితం యువతకు ఆదర్శం



మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లారెడ్డి

సిద్దిపేటఅర్బన్: కష్టజీవుల రాజ్యం కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం అనునిత్యం పోరాడిన గొప్ప త్యాగశీలి అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య జీవితం యువతకు ఆదర్శం కావాలని సీపీఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాలస్వామి, శశిధర్, పాల్గొన్నారు.

బెజ్జంకి(సిద్దిపేట): మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్ నిరంతరం ప్రజల కోసం పోరాడిన మహానేత అన్నారు. లింగం, ఎల్లయ్య, పాల్గొన్నారు.

గజ్వేల్‌రూరల్: నిడారంబరత ఆదర్శప్రాయమైన జీవితాన్ని గడిపారని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు సందబోయిన ఎల్లయ్య పేర్కొన్నారు.

చేర్యాల(సిద్దిపేట): సుందరయ్య ఆశయ సాధనకు ప్రతి కమ్యూనిస్టు కృషి చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు దాసరి కళావతి, మండల కార్యదర్శి కొంగరి వెంకట్ మావో పిలుపునిచ్చారు.

కొమురవెల్లి(సిద్దిపేట): కొమురవెల్లి పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.

దుబ్బాకటౌన్: సమసమాజం నిర్మాణమే ధ్యేయంగా నిరంతరం పోరాడిన మహానీయులు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని సీపీఎం జిల్లా నాయకులు గొడ్డుబర్ల భాస్కర్ అన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యం



మాట్లాడుతున్న ఎంపీపీ మాణిక్యరెడ్డి

చిన్నకోదూరు(సిద్దిపేట): ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యమని ఎంపీపీ కూర మాణిక్యరెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చౌడారంలో వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఏఎన్ఎంలు, ఆశా వర్కర్‌లు ప్రభుత్వ ఆస్పత్రుల్లో అందజేస్తున్న సేవల గురించి ప్రజలకు వివరించాలన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలు జరిగేలా మహిళలను చైతన్యం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనిత బాలయ్య, వైద్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం



సిద్దిపేట : అంబేడ్కర్ సర్కిల్‌లో

నంగునూరు(సిద్దిపేట): వీఆర్‌ఏ లకు పేస్కేల్ అమలు చేయడంతోపాటు ఉద్యోగాలు క్రమబద్ధీకరించేందుకు మంత్రి వర్గం ఆమోదించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ నంగునూరులో సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావు ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు.

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): కులవృత్తులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం నిలవడం సంతోషంగా ఉందని, గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా కుల వృత్తుదారులకు రూ.లక్ష అందించనున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటనను ఆహ్వానిస్తున్నామని వివిధ కులసంఘాల నాయకులు అన్నారు.

సిద్దిపేటకమాన్‌లో

సిద్దిపేటకమాన్: సిద్దిపేట అంబేద్కర్ సర్కిల్‌లో సీఎం కేసీఆర్, రాష్ట్ర ఆర్థిక వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు చిత్రపటాలకు వీఆర్‌ఏలు పాలాభిషేకం నిర్వహించారు.

రజకుల అభివృద్ధికి..

రజకుల అభివృద్ధికి సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్ రావు అనునిత్యం కృషి చేస్తున్నారని బిఆర్ఎస్ నాయకులు భూంపల్లి శ్రీహరి అన్నారు.

దుబ్బాకలో

దుబ్బాక: దుబ్బాక తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో వీఆర్‌ఏలు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీశ్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రాజు, వెంకట్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ చేతల ప్రభుత్వం

జగదేవ్‌పూర్(గజ్వేల్): బీఆర్ఎస్ అంటే మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి అన్నారు. సీఎం కేసీఆర్ కెబినెట్ సమావేశంలో వీఆర్‌ఏలను రెగ్యులర్ చేస్తామని నిర్ణయం తీసుకోవడంతో తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీఎం చిత్ర పటానికి క్షీరాభిషుకం చేసి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలేషంగౌడ్, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు కిరణ్‌గౌడ్, ఎంపీటీసీ కవిత, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, నాచారం డైరెక్టర్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మల ఎన్నికలు ఏకగ్రీవం



నూతన కమిటీని సన్మానించిన సభ్యులు

కొండపాక(గజ్వేల్): కుకునూరుపల్లిలో మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి విశ్వబ్రాహ్మణ విశ్వకర్మల సంఘం ఎన్నికలు శుక్రవారం ఏకగ్రీవం అయ్యాయి. అధ్యక్షుడిగా పీఏసీఎస్ డైరెక్టరు సర్వోజి నర్సింహ్మాచారి, గౌరవ అధ్యక్షుడు నేరెళ్ల నర్సింహ్మాచారి, ఉపాధ్యక్షుడు యాలాల సత్యనారాయణ, చొప్పదండి ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి ఎర్రోజు రాజు, కోశాధికారి కొక్కొండ లక్ష్మణ్, కార్యదర్శులు యాలాల ఆంజనేయులు, ఎర్రోజు రామదాసు, శంకరాచారి, శ్రీశైలం చారి, కమిటీ సభ్యులు లక్ష్మినర్సయ్య, వెంకటేశం, కొండయ్య, సంతోష్, సలహాదారులు పాల్కంపల్లి నరేందర్, బూర్గుల బాలబ్రహ్మం, బోజయ్యలు ఎన్నికయ్యారు. ఎన్నికల నిర్వహణదారులుగా విశిష్ట అతిథి బూర్గోజు బాలబ్రహ్మం, మండల అధ్యక్షుడు పుల్లోజు సుదర్శన్‌చారిలు వ్యవహరించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సిర్వోజు నర్సింహ్మాచారి మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **క్రికెట్ కిట్ల పంపిణీ**

తొగుట(దుబ్బాక): కాన్గల్ గ్రామంలోని గణేశ్ యూత్ అసోసియేషన్‌కు ఎంపీపీ ఉపాధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి క్రికెట్ కిట్లను శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు ఆటలతో పాటు చదువుల్లో రాణించాలన్నారు. సర్పంచ్ ప్రేమలచంద్రారెడ్డి, ఉప సర్పంచ్ మల్లయ్య, ఎఎంసీ చైర్మన్ కొమురయ్య, యూత్ అధ్యక్షుడు రమేష్‌గౌడ్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

◆ **ఫొటో గ్రాఫర్‌కు ఆర్థిక సాయం**

తొగుట(దుబ్బాక): మండల కేంద్రానికి చెందిన ఫొటో గ్రాఫర్ చిప్ప దుర్గాప్రసాద్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. దీంతో విషయం తెలుసుకున్న మండల ఫొటో, వీడియో గ్రాఫర్ల సంఘం నాయకులు శుక్రవారం పరామర్శించారు. అనంతరం రూ.10వేలతో పాటు 50కిలోల బియ్యం అందజేశారు. తొగుట ఉప సర్పంచ్ పేర్ల బాల్‌రాజు, శ్రీకాంత్, నర్సింలు, రవి పాల్గొన్నారు.

◆ **మృతుని కుటుంబానికి..**

తొగుట(దుబ్బాక): పెద్ద మాసాన్‌పల్లి మదిర వడ్డెర కాలనీలకి చెందిన బోదాసు బాలయ్య అనారోగ్యంతో ఇటీవల మరణించాడు. దీంతో విషయం తెలుసుకున్న పెద్ద మాసాన్‌పల్లి సేవా సమితి నాయకులు శుక్రవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేలు సాయం అందజేశారు.

◆ **మృతురాలి కుటుంబానికి..**

చేర్యాల(సిద్దిపేట): వీరన్నపేట గ్రామానికి చెందిన జాప్రపు సునీత అనారోగ్యంతో ఇటీవల మృతిచెందింది. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నాగపురి కిరణ్‌కుమార్ శుక్రవారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట ఎంపీటీసీ సభ్యుడు ఎలికట్టె శివశంకర్, కిష్టయ్య, విద్యాసాగర్, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

◆ **మిత్రుని కుమార్తె వైద్యానికి..**

చేర్యాల(సిద్దిపేట): తమతో కలిసి చదువుకున్న మిత్రుని కుమార్తె అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న తోటి మిత్రులు వైద్యానికి తమవంతు ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే పట్టణ కేంద్రానికి చెందిన భూమిగారి జనార్ధన్ 1988-89లో 10వ తరగతి చదివాడు. అతని కుమార్తె వైష్ణవి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుంది. విషయం తెలుసుకున్న జనార్ధన్‌తో కలిసి 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు వైద్య ఖర్చుల నిమిత్తం సాయం అందజేశారు.

◆ **విద్యార్థికి సన్మానం**

మిరుదొడ్డి(దుబ్బాక): అల్వాల గ్రామానికి చెందిన కాసగొట్టు అమర్‌నాథ్ సుజాతల కుమారుడు సంతోష్ కుమార్ ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ గ్రూపులో రాష్ట్ర స్థాయి ప్రథమ ర్యాంకు సాధించినందుకు వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం సిద్దిపేటలో జరిగిన ఓ కార్యక్రమంలో ఘనంగా సన్మానించి సత్కరించారు. వాసవి క్లబ్ ప్రెసిడెంట్ చింత రాజేంద్ర ప్రసాద్, వాసవి యూత్ ప్రెసిడెంట్ హరికిరణ్, వైశ్య భవన్ అధ్యక్షుడు గట్టు రవి, సెక్రెటరీ రవి, శ్రీధర్, వనిత క్లబ్ కోషాధికారి తిమ్మిషెట్టి విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

◆ **ఘనంగా ఉర్సు**

దుబ్బాక: మల్లేశంపల్లి గ్రామంలో హజ్రత్ సయ్యద్ షాదుల్లా బాబా పదో వార్షికోత్సవం సందర్భంగా మహేష్ అనే భక్తుడు మల్లేశంపల్లి గ్రామంలో ప్రతీ సంవత్సరం ఉర్సు నిర్వహిస్తున్నాడు. ఈ సందర్భంగా భక్తులు హాజరై మొక్కులు తీర్చుకున్నారు. సర్పంచ్ దార సత్యనారయణ, దొమ్మాట మాజీ సర్పంచ్ మోహన్ రావు, మండల కోఆప్షన్ సభ్యుడు అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

◆ **భూ సమస్య పరిష్కారానికి హామీ**

హుస్నాబాద్‌రూరల్: మీర్జాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గొర్ల వీరన్నయాదవ్ భూ అక్రమంగా పట్టా చేయించుకున్నాడని ఆరోపిస్తు గురువారం అకునూరి దీనఖ్యాతెరిన్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించింది. ఈ విషయంలో తమకు న్యాయం చేయాలని శుక్రవారం క్యాంపు ఆఫీసుకు వచ్చిన ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌ను బాధితులు కలిసి మొరపెట్టుకున్నారు. అక్కడే ఉన్న వీరన్నయాదవ్‌ను పిలిచి ఇద్దరు రాజీమార్గంలో సమస్య పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ విషయంపై ఇరువురూ అగీకరించినట్లు బాధిత మహిళ వివరించింది.

◆ **రోడ్డు పనులు ప్రారంభం**

తొగుట(దుబ్బాక): తొగుట లింగంపేట బీటీ రోడ్డు నిర్మాణ పనులను లింగంపేట సర్పంచ్ మంగ రేణనర్సింలు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోడ్డు నిర్మాణం పూర్తయితే వాహన దారులకు ఇబ్బందులు తొలగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుదర్శన్, పంచాయతీ కార్యదర్శి స్నేహప్రియ, యాదగిరి, ఐలయ్య, కర్నాకర్, రాజయ్య పాల్గొన్నారు.

◆ **అభివృద్ధిలో ఆదర్శంగా నిలుపుదాం**

గజ్వేల్‌రూరల్: గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీని అభివృద్ధిలో ఆదర్శంగా నిలుపుదామని 'గడా' ప్రత్యేకాధికారి ముత్యంరెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 19 నుంచి 27వరకు జరుగుతున్న ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 1వ వార్డులో జరుగుతున్న పనులను శుక్రవారం మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, స్థానిక కౌన్సిలర్ చందుతో కలిసి పరిశీలించారు. పంబాల శివకుమార్, తలకొక్కుల దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

◆ **వైద్య శిబిరానికి విశేషస్పందన**

కొండపాక(గజ్వేల్): కుకునూరుపల్లి మండల కేంద్రంలో శుక్రవారం ప్రైవేటు ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి విశేషస్పందన వచ్చింది. వైద్యులు శరత్ చందర్‌తో పాటు జీవన్ రాజులు వివిధ రకాల పరీక్షలు చేసి మందులను అందజేశారు. సుమారు 300 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. పీఎస్ఆర్ ట్రస్టు నిర్వాహకులు నరేందర్, బీఆర్ఎస్ నాయకులు సంపత్, నాగరాజులకు బీపీ షుగర్ పరీక్షలు చేసి మందులు అందజేశారు.

◆ **రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం**

దుబ్బాక: రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తుందని దౌల్తాబాద్ మండలం సూరంపల్లి సర్పంచ్ అయ్యగారి నర్సింలు అన్నారు. సూరంపల్లి గ్రామానికి చెందిన సోమన్న గారి యాదగిరి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో మంజూరైనా రైతు బీమా రూ.5 లక్షల బాండ్ చెక్కును శుక్రవారం బాధిత కుటుంబానికి అందించారు.

◆ **సకాలంలో నీటి సరఫరా చేయండి**

దుబ్బాకరూరల్: పదిహేను రోజుల నుంచి మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదని తిమ్మాపూర్ పంచాయతీ 4వ వార్డు సభ్యుడు తీపిరెడ్డి రంగారెడ్డి ఆరోపించారు. శుక్రవారం ఆయన ఫోన్ ద్వారా విషయాన్ని అధికారులకు తెలిపాడు. నల్లాల ద్వారా నీళ్లు రాక పోవడంతో గ్రామ ప్రజలు ఇబ్బందులకు గురౌతున్నారని వివరించారు. వేసవిలో నీళ్లు రాక పోవడంతో గ్రామ ప్రజలు ఇబ్బందులకు గురౌతున్నారని సకాలంలో నీటిని సరాఫరా చేయాలని కోరారు.

◆ **రైతుల ధర్నా**

చిన్నకోదూరు(సిద్దిపేట): రైతులు తెచ్చిన ధాన్యాన్ని తరుగు, తాలు పేరిట రైస్ మిల్లుల యాజమాన్యం తిరస్కరించడంతో ఆగ్రహించిన రైతులు శుక్రవారం రామునిపట్ల వద్ద రాజీవ్ రహదారిపై ధర్నా నిర్వహించారు. రేగులపల్లి గ్రామానికి చెందిన రైతులు రామునిపట్ల శివారులోని సాయి శివ బాలాజీ రైస్ మిల్‌కు ధాన్యాన్ని తెచ్చారు. 30 బ్యాగులు తాలు, తరుగు పేరిట కట్ చేయడంతో రైతులు ఆందోళనకు దిగారు. ఎస్ఐ శివానందం అక్కడకు చేరుకుని రైస్ మిల్ యాజమాన్యంతో మాట్లాడి రైతులకు నచ్చ చెప్పడంతో రైతులు శాంతించారు.

◆ **ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం**

దుబ్బాక: దుబ్బాక మున్సిపల్ పరిధిలోని లచ్చపేట ఆదర్శ పాఠశాలలో 2023-24 సంవత్సరానికి గానూ ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైందని ప్రిన్సిపాల్ సుప్రియ అన్నారు. పదోతరగతిలో ఉతీర్ణత సాధించిన విద్యార్థులు మే 25వ తేదిలోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

దౌల్తాబాద్ మోడల్ స్కూల్‌లో..

దౌల్తాబాద్ మోడల్ స్కూల్‌లో ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ యజ్ఞశ్రీ తెలిపారు.

◆ **గొల్ల, కురుమల అభివృద్ధికి కృషి**

హుస్నాబాద్: గొల్ల, కురుమల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత అన్నారు. రెండో విడత గొర్ల పంపిణీ అవగాహనలో భాగంగా ఆరపల్లె, హుస్నాబాద్ గొర్ల పెంపకందారుల సహకార సంఘాల సమావేశం మండల పరిషత్ సమావేశ మందిరం, ఆరపల్లె యాదవ కమ్యూనిటీ భవనంలో నిర్వహించారు. పశుసంవర్ధక శాఖ ఏడీ వెంకట్‌రెడ్డి, పశువైద్యాధికారి అజయ్, కౌన్సిలర్లు వేణు, శ్రీనివాస్, రాజు, శంకర్ రెడ్డి, మార్కెట్ కమిటి డైరెక్టర్ దేవేందర్, గొర్ల పెంపకందారుల సహకార సంఘం అధ్యక్షుడు కాశబోయిన సంపత్, చౌదరి అశోక్ యాదవ్, యాదవ సంఘం అధ్యక్షుడు గొర్ల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

◆ **కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలి**

తొగుట(దుబ్బాక): రైతులకు మద్దతు ధర అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని తహసీల్దార్ జహీర్ అన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్‌తో పాటు రాంపురం, బంజేరుపల్లి, లింగాపూర్ కొనుగోలు కేంద్రాలను ఎఎంసీ చైర్మన్ కొమురయ్యతో కలిసి పరిశీలించారు. ధాన్యం వ్యవసాయ బావుల వద్ద ఆరబెట్టుకుని తీసుకురావాలని రైతులకు వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం మగ్దూం అలీ పాల్గొన్నారు.

◆ **వడ్లూరును రెవెన్యూ పంచాయతీగా మార్చాలని వినతి**

బెజ్జంకి(సిద్దిపేట): వడ్లూరు గ్రామాన్ని రెవెన్యు పంచాయతీగా మార్చాలని కోరుతు పలువురు గ్రామస్థులు శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1వ నంబర్ నుంచి 498 సర్వే నంబర్ వరకు భూములన్ని వడ్లూరు శివారలోనే ఉన్నందునా వాటిని తమ గ్రామపంచాయతీకే చేయాలన్నారు. సుదాకర్‌రెడ్డి, నర్సయ్య, రవీందర్ రెడ్డి, మల్లికార్జున్, పాల్గొన్నారు.